# కామాయని

మూలం :
శ్రీ జయశంకరప్రసాదు

అనుసరణ :
కొంపెల్ల సోమేశ్వరశర్మ బి. ఏ.

దేవగణములన్నియు కర్తవ్యపథ విముఖులై సంయమవిహీన జీవితములను గడపుచు ఉల్లాసవిలాసములందు మునిగి తేలుచున్న కాలమది. ధర్మనిర్వాహణా వైముఖ్యము మహాప్రళయమునకు దారితీసినది. దేవలోకమున ప్రేమలీలలు ఉల్లాసవిలాసములు పరిసమాప్తములైనవి. నశ్వరమైన దేహమునే ఆత్మగా తలచి, దైహికానందమునే యానందమనుకొని, తదానంద సాధనయే జీవనధ్యేయమనితలచియు కార్యకరణమునకు వెనుదీయని సమయమున కర్మానుగుణముగ దేవలోకమున మహాప్రళయము సంభవించినది. దేవతలు తమకలుషాగ్నిజ్వాలలయందు తామే భస్మీభూతులైరి. ఆలోకమంతయు దగ్ధమై ప్రళయజలమగ్నమైనది. ఎటుచూచినను విలియజలధినిర్ఘోషములు. గగనమున ప్రళయజీమూతముల ప్రచండార్భటులు.

దేవలోకమున మనువొకండుతప్ప సర్వులు పంచత్వము నందిరి. మనువుతానొక యోడయం దాసీనుడాయను తనగమ్యస్థానమేదో తనకే తెలియదు. ముందుప్రళయ జలమధ్యమునుండి తప్పించుకొనవలెను. తత్క్షణమే అతడొక యోడయం దాసీనుడై పయనమొనర్చెను. భీకరతరంగముల తాకిళ్లకులోనై యిటునటునూగులాడుచు కతిపయదినములు గడచిన తరువాత మనువుయొక్క నౌక హిమవత్పర్వతశిఖిర ప్రాంతమును చేరినది. తత్పర్వతో పరిశిఖరాగ్రము నారోహించి, తరుణతపస్వియొకండు గాఢతపమొనర్చుచున్నటులు దృశ్యమానుడగుచు, మనువుజలప్రళయ ఫలితమున నేర్పడిన సురలోకశ్మశానమును తదేక దృష్టితో చూచుచుండెను. అతనినిచూచి ప్రళయసాగర తరంగములుకూడ దయార్ద్ర వితములైనవి, జలధిశాంతించినది!

మనువు తన యోడనొక విశాల వటవృక్షమునకు కట్టియుంచెను. ప్రళయజలము లుపశమించినవి. పుడమి నెమ్మదిగా కడవినుండి బైటపడజొచ్చినది. మనువుయొక్క హృదయము కరుణారసనిష్యందినియైన కావ్యమువోలె వేదనామయమైనది. అతని హృదయవేదన వినుటకు ప్రకృతి తప్పవేరొండెవ్వరును లేకుండెను. ప్రకృతికట్టి వేదనలు సుపరిచితములగుటవలననే కాబోలు నాయమకూడ మనువుయొక్క హృదయవ్యధను వినుట కౌదాసీన్యము వహించినది!

## చింత

ప్రళయఫలితముగ ప్రకృతియందు కానుపించిన భీకరదృశ్యములను చూడగనే, మనువుయొక్క మనస్సునందు తొలిసారిగా చింతయుదయమందినది. ప్రకృతితన నెటులనూ, లక్ష్యపెట్టక తనగోడువినుటకై యదివరకే నిరాకరించినట్లు కనుపించెనుగాన అతనికి చింతయే శరణ్యమైనది. మనువు చింత నిట్లు సంబోధించినాడు.

“ఓచింతా, నేడుతొలిసారిగ నీదర్శనమైనది. ప్రపంచమను నందనవనమున విషభుజంగమవు నీవు! అగ్ని పర్వతము బ్రద్ధలైనప్పుడు తొలిసారిగాపైకి వచ్చు జ్వాలాముఖివి! ‘లేమి’ అను కారణమునకు జనించు చపలబాలికవునీవు! నీవు మానవునిమస్తకము నందుండి, మందభాగ్యమును సూచించుదురదృష్టలిపివి! భీతియను జలధియందుద్భవించునట్టి యస్థిరతరంగమవు! నిరంతరము జీవులరక్తమును పానమొనర్చుచు, అనవరతమాతనిని ప్రయత్నశీలునిగ నొనర్తువు ... నీవేచింతవు!”

‘చింత’నుసంబోధించుచునే మనువుచింతాక్రాంతుడయ్యెను. గతకాలపు స్మృతులతో నశించిన సుఖసంపదలనుగూర్చి ‘చింత’ నొనర్చినకొలది దుఃఖమాతనినిమరింత దట్టముగాచుట్టుముట్ట జొచ్చినది. ఐనను దేవసృష్టియొక్క దివ్యవిలాసములను గూర్చిన స్మృతులాతని పీడకుండెను. అతడట్లే చింతింపసాగెను.

"ఒకప్పుడు దేవలోకము సౌఖ్యములనెడు మణిదీపముల వెలుగులతో కలకలలాడుచుండెను నేడది యంతయు నంధకారమయమైనది. నిరాశాపూర్ణమైనది. ఆకాశవీధినియానిలము లెట్టులు సర్వదా మేఘసమన్వితములై యొప్పునో, యటులనే దేవలోకమంతయును, నిత్య సౌఖ్యసంభరితమైయుండెడిది. సర్వశక్తిసంపదలు, సమస్తసౌఖ్యములు దేవతలయధీనముననుండెడివి. నిత్యైశ్వర్య సుఖ సంపన్నతవలన జనించిన సంతోషము, వారిజీవిత సాగరముననొక చంచల తరంగమువలె సంచరించెడిది. దేవతలదివ్య జీవిత కుసుమములు, నిత్యమును ఆమోదప్రమోద పరిమళగంధములను వెదజల్లుచుండెడివి. రానురాను దేవతలు, కేవల భోగవిలాసమయులై, ధర్మనిర్వహణావిముఖులైరి. తత్ఫలితముగ సురలోకము శ్మశానమైనది. ఉషస్సునుబోలి నవయవ్వనములతో, చంద్రికల నపహసించు సురుచిరమందహాసములతో, సదాభ్రమరములవోలె స్వేచ్ఛగా, నిశ్చింతగా పరిభ్రమించు దేవబాలల సుందరశృంగార విలాసములు — ఆ కులుకుమిటారుల సోయగములు — అన్నియును వినష్టములై నశించినవి! భోగవిలాసములు దగ్ధములైనవి! సుగంధపుష్పలతా కుంజముల మధ్య సయ్యాటలాడు దేవకన్యలప్రేమలీలలు శూన్యమున కలిసిపోయినవి! సురబాలలమధురగానములు మాయములైనవి! "మదిరాసవ పానవిశేషముచే నెవరినెవరినేత్రములను రాగభరితములై కించిదరుణితములై యుండెడివో, ఎవరిశిరములందు కల్పవృక్షము సదా సుకుమార సుందర కుసుమములను వెదజల్లుచుండెడిదో అట్టి దేవతలు, అసంతృప్తి వాసనలకు తామే ప్రతినిధులై యొక్కసారి నాశమందిరికదా!"

ఇట్లు మనువు దేవలోకమునందలి భోగములను తలచుకొని వాని నాశమునకు దుఃఖించుచుండగనే భయంకరప్రళయదృశ్యములను గూర్చిన స్మృతులచే చింతాసాగరమున మరింతలోతుకు మునిగెను. "ఆహా ఎచట దేవబాలల నయనకమలములనుండి యానంద బాష్పములు వర్షించుచుండెడివో యచటనే భీషణ మేఘములనుండి భయదవర్షములు కురియుచున్నవి. అచటి దేవసుందరుల కంఠమున వ్రేలాడు నవవికసిత పుష్పమాలికలు, ఉరిత్రాళ్లైనవి! ఎచట యజ్ఞబలుల పూర్ణాహుతులు ప్రకాశించెడివో అచటనే జలధి తరంగములు ప్రళయనర్తనములు! దశదిశలవిననైన హాహాకారధ్వనులతో ఆర్తనాదములతో, వజ్రములుకూడ సహస్రశః విశ్లథములై చూర్ణీభూతములైనవి. విద్యుల్లతలు ముక్కముక్కలై పడి భీకరధ్వానము లొనర్చు మాటిమాటికి పృథ్విని కంపిల్లజేసినవి. భూమికంపమొందుచున్నట్లుకనుగొనిన తోడనే యాలింగన మొనర్చి యిదిమిపట్టుకొనుచున్నదోయనునట్లు ఆకాశము వినీలమై వర్షరూపమున పుడమిని సోకినది. మరియొకవైపున కుటిలములగు కాలపాశములో యనునట్లు జలధితరంగములు చుట్టుముట్టినవి. ప్రపంచమూలతత్త్వముల భయాకరసమ్మిశ్రణమది.

మనువు హిమాలయ శిఖరపై యోచనాసీనుడై చింతించుచుండగనే, దేవలోకమునందలి గతకాలపు సుఖభోగవిలాసములును, వాని పరిణత స్వరూపములైన భీకర ప్రళయదృశ్యములును మరల నొకసారి కండ్లకు కట్టినట్లయ్యెను. ఇంతలో వాతావరణమున నొక క్రొత్త మార్పుగోచరింపసాగెను. అది ఆశ.

## ఆశ

నిజకిరణపటల విరాజమానయగు జయలక్ష్మివలె యుషాసుందరి యంధకారమును చీల్చి చెండాడుచు, నవోదితయైనది. ఉషఃకిరణములధాటి కోర్వజాలక దాగిపోయెనో యనునట్టులంధకారముదూరీభూతమయ్యెను. ధరిత్రిని మలిన మొనర్చిన భయభీతులు తొలగిపోయెను.

వర్షకాలముగడచినది. శరత్కౌముదులు నవనవవికాసములతో దినదినప్రవర్ధమానములైనవి. హిమకణముల విమలజలములచే తమముఖములను ప్రక్షాళన మొనర్చికొని యభ్యుదయమునందుచున్నవో యనునటులు వనస్పతులు తలలనెత్తినవి. జలధిశాంతించి

నది. గతించిన ప్రణయరాత్రమునందలి కోలాహలమునకున్న పితురాలైన క్రొత్త పెండ్లికూతురనదగు పృథ్వి సముద్రమనుశయ్యపై కూర్చొనియున్నదేమో! నన్నట్లు కానుపించెను. ఏమైనను పృథ్వి మనువునకొకనూతన ప్రపంచము. అందు, తన ఏకాంత స్థానమును తానేమరలమరల కలియజూచికొనుచు, కొంతసమయముగడపెను. అంతయును నిశ్శబ్దమయముగనున్నది. హిమఖండములకోలాహలమున జీవకోటి బిగ్రబిగిసికొని చైతన్యమును కోల్పోయేనోయనిపించినది. ఎంత చూచినను మరొకరు కానరాకపోవుటచే మనువు మరల ఆకసమువంక చూచెను. ఇదేమి! మదిరాపానమత్తుడైవడైన తలక్రిందులగునట్లు విసరికొట్టిన ఆసవపాత్రయా? యను విలక్షణ భావనలతో నాకాశమును తిలకించుచుండగనే కష్టములుతొలగిపోయి నిక వగవపనిలేదని చెప్పుచున్నట్లు మలయానిలము మెల్లగ వీచెను. విరాట్ పురుషుడు ప్రపంచపటముపైనొక క్రొత్తచిత్తరువును రచించుటకై బంగారమును రంగరించుచుండెనో యనునటు లుషఃకాంతులు వెల్లివిరిసెను.

ఆ విరాట్ స్వరూపుడెవ్వరో! ఎవ్వనియాజ్ఞచే సూర్య, చంద్ర, వాయు, వరుణాదిదేవతలు నియుతిననుసరించి చరించుచున్నవారు? ఎవనిసంకల్పమాత్రమున ప్రళయమువచ్చినది? ఆ సమయమున సూర్య, చంద్రాదులేల ఖిన్నులై వివశులైరి? ప్రకృతికధిదేవతలైనవారలే యట్లు దుర్బలులగుట యెంతటియాశ్చర్యము! సూర్యచంద్రాదులకుగాని, నాకుగాని, వాస్తవమైన యస్తిత్వమేలేదేమో! అవును. లేదు. మేమందరము ఆ ప్రకృతిచేతి కీలుబొమ్మలము. విధిచేతి పాచికలము.

ప్రళయము ప్రకృతి యొక్క భయంకర పరివర్తనము. అసలు ప్రకృతియేసదాపరివర్తనశీలమైనది. జీవులయైశ్వర్యశక్త్యున్నతులెంత యత్నించినను పరివర్తనమును నిరోధించుటపొసగదు. అది యవశ్యంభావి.

ఈ జిజ్ఞాసయే క్రమశః పెరిగి, స్వానుభవమునందొక యనంతశక్తిగా రూపొందినది. అదియే ఆశ. దానిని మనువిట్లు వర్ణించెను. "హృదయమునందుత్సుకతనుద్భవింపజేయు మధుర స్వప్నమువోలె మనము నావహించి విచిత్రభావనలను జనింపజేయుచు, ప్రకాశమానమైన మరొక వింత రూపమునుదాల్చి నాలో ప్రాణములను సంచరింపజేయుచున్నావు! ఆశా! నీ వెంతటి యద్భుత రూపిణివి?"

'ఆశ' యాతనిలో మరింతగా వికాసమంది మనోరంజకముగా కానుపించినది. అది జీవన సంగీత రాగ మాధుర్యమును కర్ణపేయముగా వినుపించి, మనువును తన్మయించి, లోకమునందు స్వస్థానమును కల్పించుకొనవలెనను దృఢలాలస నుత్పన్న మొనర్చినది.

ఇంతలో ప్రకృతి కాంత నావచ్ఛాదించిన యంధకారయవనిక పూర్తిగవైదొలగెను. ప్రళయాత్పూర్వమున నెట్లు పచ్చపైరులతో కలకలలాడుచుండెనో అటులనే ప్రకృతి హరిత శాద్వలములతో నలరారినది. కంటికానునంతవరకును పుడమి బంగారు పంటలతో కలకలలాడినది. సుఖశాంత సంతోషములకు మూలకారణమై, ప్రళయజల నిర్మగ్నమగు తరిభూమి కాశ్రయ మొసంగి కాపాడునట్టి యుదారమూర్తియును, బహువిధ మణిరత్ననిధానమును, అగు హిమవత్పర్వతమును సమీపముననేకాంచి, గాఢ నిద్రావస్థలో మధురస్వప్నమును కాంచి ఆనందమగ్నుడై, రోమాంచితుడైనట్లొక యనిర్వచనీయానుభూతి నందినాడు. ఆ మహామహీధరము తన నిస్తబ్ధతా మనోహర వైభవముతో, శీతల జలస్వచ్ఛ నిర్ఝరులతో జీవిత మాధుర్యమును పునఃపరిచయ మొనర్చుచుండెను. హిమవత్పర్వతమునందలి సువిశాలమైన సుందర గుహలో నొక రమణీయ స్థానమును మనువు స్వనివాసముగ నొనర్చుకొనెను. ఆతని మనమున నిసర్గమైన దైవీ సంస్కారము జాగరితమై యజ్ఞకర్మములను నిర్వహింప ప్రేరేపించెను. దృఢనిశ్చయముతో నాతడు జీవితమును తపశ్చర్య కంకిత మొనర్చెను.

దినదినమూ, మనువొనర్చు యజ్ఞము లహార్ధూరు

ములచే భూమ్యాకాశములు నిత్యసుగంధ యుక్తము లగుచుండెను. యజ్ఞమున శేషించిన యన్నము నాతడు ప్రతిదినమునను దూరముగ కొంపోయి విడచి వచ్చుచుండెడివాడు. జలప్లావనమునుండి దైవానుగ్రహావేశ వశముననే యితర ప్రాణియైనను సురక్షితమై బ్రతికియున్నచో, తత్ప్రాణి కాయన్న మాకలి తీర్చుకొని ప్రాణములు నిల్పుకొనుట కుపయుక్తమగు నను తలపుతో నాతడు హవ్యశేషాన్నమును మరువక దినదినమును దూరస్థలమున నుంచెడివాడు. దుఃఖమును స్వయముగ ననుభవించిన కారణముననే దుఃఖబాధాతీవ్రతను మనువు గ్రహింపగల్గెను. ఇతరుల దుఃఖములనుచూచి ఖేదపడనేర్చెను. దుఃఖనివారణకై ప్రయత్నము సలుపతలచెను.

మనువు సదా గంభీరమైన మౌనమును ధరించి, జాజ్వల్యమానమగు హవనకుండముకడ సుపస్థితుడై దీర్ఘచింతలో నిమగ్నుడగుచుండెడివాడు. ఆతడు నెరపునది పవిత్రకర్మమయ జీవనమైనను, అందలి ఏకాంతవాసము, ఏకాకితనము, మనువునకు విచారహేతువయ్యెను. నింగివైపునకు చూచుచు తన యొంటరితన మెప్పుడంతమగునోకదాయని మనమున విలపించుచుండెడివాడు. ఆతని యాంతరంగనేత్రమైనవి యత్పథమునందలి తారకలు మాత్రము కాంతి వితాన మొనర్చుచు హృదయమున కాహ్లాద మొనగూర్చుచుండెను. అట్టి ప్రకృతి దృశ్యములను చూచుకొలది, నిద్రాణమైన యాతని మనము, ముకుళితమైన పుష్పములు విరియబూసినట్లు చైతన్యవిలసితమై వికాసము నందుచుండెడిది.

మనువుయొక్క అనాదివాసనలు నూతనస్వరూపము ధరింపసాగెను. తనలో మధుర మధురమైన ప్రాకృతిక వాంఛ లెన్నో విద్యమానములయ్యెను. ఆతని హృదయమే పూర్వపరిచితయైన ముదితతోడ ద్వంద్వ సౌఖ్యము ననుభవింప వాంఛించినది. ఏకాంతజీవితమునకు స్వస్తిచెప్పి తత్క్షణమే తానొక సహజీవితోడి మధుర సాంగత్యము నొందగోరినాడు.

కాని యాతని జీవితములో-తనను, తప్పించినచో మిగిలిన దంతయు శూన్యము! ఇక ద్వంద్వ సౌఖ్యము నందలి మధురానుభూతి కవకాశమెక్కడ? "ఓ నా శూన్య జీవనమా! నే నెంతవర కిట్టు లేకాంతనివాసమున బంధితుడనై యుండవలయునో? దుఃఖభరితమైన నా జీవనగాథను నెవరి వీనుల మీద విన్పించి హృదయతాపము నుపశమింపజేసికొందునో?" అని అంతరంగమున తర్కించుచు - "కాదు కాదు నేను సదా మౌనమునే వహింపవలెను. నా హృదయము నందు గుప్తమైన కోశాగారమగు నా 'చింత'ను నేనేల వ్యర్థముగా బహిరంగ మొనర్పవలెను!" అని వెంటనే చింతతో సతమతమగుచుండెను. ఆతడట్లాలోచించుచుండగనే, సురుచిర దరహాస దంతరుచులనీను తరుణివలె నాతని కట్టెదుటనే వెన్నెలరాత్రి సహచారిణియై భాసించినది. ఆమెను మనువిట్లు సంబోధించినాడు.

"నిశాసుందరీ, అదిగో, నీ యంబరమైన యాకసమునుండి చెరగుజారుచు నస్తవ్యస్తమగుచున్నది దాని నొకపరి సద్దుకొనుము. నీ యాభరణములైన తారకలు రాలి చిందర వందరగా పడియున్నవి. వానిని వేవేగ పొందుపరచుకో! ఓ రజనీ. యవ్వన మదమత్త విలాసినీ, నీ యంబరమైన నీలాకాశపు పైట చెరగు చినిగినది, తొలగినది కాబోలు! నీ మాయావిశ్వము నీ యంగ ప్రత్యంగ సౌందర్యమును దోచుకొన జూచుచున్నది. ఆ ... ... నీవా సంగతి నెరుగనట్లుంటివే! నీ అపూర్వ సౌందర్య విలాసముల విన్నాణివైన నీవు విరక్తవై తిరగాడుచున్నట్లు కనుపించుచుంటివేల? నీవు విరహమున తప్తమగుట వలన ఏ గాయముల మచ్చలు నీ హృదయపథమున నేర్పడినవో - వాటిని మరచిపోయి మరల వెదకికొనుచుంటివా?

నేనుకూడ నీ వలెనే యొక వస్తువును మరచితిని. అది ప్రేమయో, బాధయో, భ్రమావేశమో జ్ఞప్తికి వచ్చుటలేదు. అదేమైనను - నా హృదయమున

కానంద ప్రమోదములను చేకూర్చును. ఒకవేళ రజనీ! ఆ విస్మృతి వస్తువు నీ కెక్కడనైన కనుపించిన యెడల, నీ యలంకారములైన తారాగణముల సౌందర్యములను ప్రకృతిని దోచుకొన నిచ్చినట్లులే, నా వస్తువునుకూడ దోచుకొన నీయకు సుమా!

## శ్రద్ధ

మను విట్లు కల్పనా లోకమున విహరించుచుండగనే యాతని వీనులకొక సుకుమార కంఠస్వరము వినబడెను. అది యొక పిలుపు. "సంసార సాగర తరంగములచే తీరమునకు విసరికొట్టబడిన కాంతిమయ రత్న పద్మాభసమానులై, నేడీనిర్జన వనమున స్వశోచిః ప్రభాపటలములను విరజిమ్ముచుంటి మీరెవ్వరు?" ఆ యాక్రోశము మనువు చెవుల సోకినది. ఆ మధుర కంఠనాద మెటునుండి వినవయ్యెనో ఆ దిశకేసి యతడు చూడగా ఆ దిసనే యొక సుందరనారి మనువున కభిముఖముగా వచ్చుచుండెను. ఆదికవియగు వాల్మీకి సుందర ఛందములనుపోలిన యమృతవాణి యామె ముఖమునుండి వినిర్గతమైనది. వినీల సుందర వస్త్రమును ధరించిన యామె సుందరకోమల యర్ధనగ్న శరీరము మేఘపటలమునందొక గులాబిరంగు మెరపు వలె కన్నెదుట కనుపించినది. అమృతాస్వాదనమునకై నీలమేఘములు చంద్రుని పొందగోరుచుండెనో యనునట్లామె ముఖచంద్రమునపై నల్లని కుటిలకుంతలముల యందము విలసిల్లినది. ఆ జవ్వని నామధేయము శ్రద్ధ. మనువు శ్రద్ధతో తనను తాను పరిచయ మొనర్చుకొనుచు నిట్లనెను.

"జాజ్వల్యమానమైన జ్యోతిర్మండల మాకాశము నుండి పతనమునొంది నిరాధారమై పరిభ్రమించునటుల నేనీ నిర్జనస్థానమున నిస్సహాయుడనై ఏకాకిగ తిరుగాడుచున్నాను. ధరామ్యాకాశముల మధ్య నా జీవనము, యత్యుపాయములచే పరిష్కరింపబడని దుర్భరనిత్య సమస్య! నా బ్రదుకొక ఘటాకాశము! ద్రవీభూతమై, ఝరీరూపమును దాల్చి సాగరమునకలిసి మరల పూర్వస్థితినిపొందని హిమఖండమును నేను! నా యీ జీవన మొకనిగూఢ, రహస్య సమస్య! విస్మృతి మార్గముల వెంబడి నడచుచు, జీవన సమస్య నెరుగుటకై యహంకార పూర్వక యత్నముల నొనర్చుచు, విఫలుడనై, తిరుగాడు వెడగుతాడను! నేను—మను నామధేయుడను!

(సశేషము)

## ఏజంట్లు కావాలి!

రాజమహేంద్రవరం, విశాఖపట్టణము, విజయనగరము కడప, తిరుపతి–యింకా యితర ప్రదేశాలలో మా పత్రికలు అమ్మబడనిచోట్లలో తమ స్వంత బాధ్యతపై అమ్ముటకు – ఏజంట్లుగా నున్నవారికి రూ. 100/-కు రూ. 20/-లు. కమీషను, ఒక ఫ్రీకాపీ యివ్వబడును.

అడ్వర్టైజుమెంటులను కాన్వాస్ చేయువారికి మంచి కమీషను సదుపాయముల నివ్వగలము.

వివరములకు:

గృహలక్ష్మి కార్యాలయం

రాయపేట, మద్రాసు-14.

# కామాయని

మూలం :
శ్రీ జయశంకరప్రసాదు

అనుసరణ :
శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ బి. ఏ.

(గతసంచిక తరువాయి)

"సుందరీ - నా శిథిల నిశిర జీవితమున కత్యంత సుందర సందేశము నందించు దేవదూతివైన యుదార మూర్తివి నీ వెవ్వరవు? నా యంధకారమునంత మందించు విద్యుల్లతికవు. నా హృదయతాపము నుపశమించు శీతలమలయ పవనమవు. నీ వెవ్వతెవు? చెప్పుము — శుభమయీ, చెప్పు!"

శ్రద్ధ మనువున కిట్లు సవినయముగ ప్రత్యుత్తర మిచ్చెను. "స్వామీ, నన్నుగూర్చి నేనెరిగింపవలె నన్నచో, ముందటిమాట - నా పితృపాదుల ప్రియ సంతానమును నేను - మేము గాంధారదేశవాసులము. లలితకళాభ్యసనము నా కత్యంత ప్రమోదకరము. ఒకప్పుడు నేనీ హిమవత్పర్వతము దిక్కున చూచుచు, కష్టభారముచే పుడమియే ఇట్లు మడతపడెనా యను కొంటిని. నా మనస్సునం దాందోళన పట్టజాలక యొక్కనాడు నేను ముందునకువచ్చి ఈ పర్వత మాలికలయందలి యపార సౌందర్యమునుచూచి ఆకలి దప్పులనుకూడ మరచి విహరించుచుంటిని. కొన్ని దినములు గడచెను. ఇట్లుండగా యనంతసాగరమీ పర్వతమును చుట్టిముట్టి గట్టితాకిళ్లతో తట్టసాగినవి. నాటినుండి ఇచటనే, నేనేకాకినై తిరుగాడుచు నిటకు వచ్చితిని. ఇచట యజ్ఞబలుల యన్నము లుండుటనుచూచి, ఈ ప్రాంతముననే మరియొక వ్యక్తి నిస్సంశయముగా జీవించి యుండునని తలచితిని."

"హేతపస్వీ, నీవేల దుఃఖమయుడవై, తీవ్రవేదనలతో హతాశుడవై కుందుచుంటివి? వైరాగ్యమొక సుందరరూపమున నీ మనమున ప్రవేశించి, నీలోని జీవనకాంతిను నిశ్శేష మొనర్చుచు వంచన నొనర్చుచున్నదాఏమి? — దుఃఖములకు వెరచి, కామమునుండి తప్పించుకొనుటకై భీరుత్వమున పారిపోజూచుచుంటివాయేమి? దుఃఖమనునది ఈశ్వరుని శాపము కాదు! అదియొక వరము సుమీ! దుఃఖమనెడు చీకటి రాత్రియేకదా సుఖమను నవోషస్సును ప్రసవించునది? - ఉత్సాహమయుడవై యుండుము. దుఃఖముకూడ పరాత్పర దత్తమగు శుభమనియే తలచుము."

మనువు:—"జవ్వనీ, నీ మాటలుత్సాహ కరములుగ నున్నను నాజీవనము సుఖోపాయ విహీనమైనది. వాస్తవముగా జీవనపరిణామము నిరాశ మాత్రమే. గాంధారపుత్రీ, నన్ని నిరాశతో, నిస్పృహతోడి తపముతో జీవనమును వ్యయమొనర్పకొన నిమ్ము."

శ్రద్ధ:—"తపస్వీ, ఏల యింతటి ధైర్య విముఖత? కేవలము తపమొనర్చుటయే జీవనము కాదుసుమీ. ఒక క్రొత్తను కనుగొమ్ము. ప్రకృతి ఎల్లపుడును పురాతన పద్ధతినే సహించదు. జీవనము ప్రకృతి యందుండుటచేత - నదియును ప్రకృతి కనుగుణముగ చరించుచుండును. జీవిత వికాసము నవీనత యందున్నది! వాడిన పూలతోడనే ఎల్లప్పుడు ప్రకృతి తనను సింగారించుకొనదు! వాడిన కుసుమములను దూళిపాలొనర్చి, వెంటనే నవవికసిత సుకుమార కుసుమములతో తన నలంకరించుకొనును. అందువలననే ప్రకృతి నిత్యయవ్వనయైనది! శ్రద్ధ, తన ప్రసంగముద్వారా చిరకాలమునుండి మనువు ఆచరించుచున్న నిశ్శబ్ద నైరాశ్యమయ తపోజీవనము నొకింత సడలించి,

నవాగతయగు తన సాంగత్యమును స్వీకరింపుమని సూచించినది.”

ఆమె తనను తాను మనువుకడ నర్పణ మొనరంగుచు నిట్లనెను “ఈ విశాల విశ్వమున నేకాంతవాసమొనర్చు పుణ్యుడవైన నీ కిదే నేను సహచారిణినై భవసాగర తరుణోపాయములైన నా సేవల నర్పించుచున్నాను. నేడు నా జీవిత సర్వస్వమును, నా యందలి దయ, మమత, మాయ, సౌందర్యము అన్నియును నీ పదపంకజములఁ బోల నర్పించితిని. గుణరత్న భాండారమైన నా స్వచ్ఛహృదయము నీ యధీనమైనది. శక్తిశాలివై జయమును చూరగొనుము. పరాత్పరుని మంగళాదేశము నీ కింకను వినబడుటలేదా! మునీ, నిర్భయముతో స్వీకరించు, జీవన ధ్యేయమును సాధించు ... ”

మనువందులకు సుముఖుడైనట్లు కనుపించగనే శ్రద్ధ మరల నిట్లనెను. “మనుష్యునిలో నంతర్నిహితమైయుండు శక్తి, వ్యస్తమై వ్యాకులమై ఉపాయశూన్యమై చెల్లాచెదరైయున్నది. అట్టి శక్తిని సమన్వయమొనర్చి మానవత విజయమునందుగాక” అనుచు ప్రకృతిపై విజయము సాధింపనాదేశించెను ఆమె వచనముల ప్రభావము మనువును పూర్ణము వశమొనర్చుకొనెను.

## కామము

శ్రద్ధ ఉత్సాహ వచనములతో మనువునకు మనోధైర్యము కల్గించెను. పిమ్మట మనువు శ్రద్ధయొక్క సౌందర్య ప్రేమామృత ధారాతర్పణములచే తనను తృప్తినొందించుకొనుటకై సంయమమును త్యాగమొనర్పదలచినాడు. భోగవిలాస భరితమైన పూర్వపు సంస్కారము అతనిలో మరల తలనెత్తినది. ఆ నాటి యర్ధరాత్రమున, నలుగడల నలమిన చీకటులమధ్య సమాసీనుడై, శ్రద్ధయొక్క సౌందర్య, భోగప్రేమామృతములనుగూర్చి యోచించు, కొంత వడికి నిద్రాదేవతయొడిలో విశ్రమించినాడు.

నాటిరాత్రి స్వప్నములో కామదేవుని సాక్షాత్కారమైనది. ఆ దైవమును మధుర కంఠముతో మనువున కిట్లు సందేశించెను. “దేవలోకమున, నిజసతియగు ‘రతి’తో సుఖోపభోగముల తేలియాడుచుండెడి కాముడను నేను! నేను ‘తృష్ణ’ను సంచరింపజేయుచుండగా ఆ తృష్ణాపూర్తికి తగు సాధనములను మార్గములను ‘రతి’ చూపుచుండును. మా యిరువురి సత్యమును, లోకమునకొక యాకారమును, స్వరూపమును కల్పించునట్టి సుందర విశ్వముసృజించు ప్రారంభిక చక్రము! ప్రకృతి పుష్పవతియైన లతవోలె, నవయవ్వనముతో నూగులాడు సమయాన, పురుషుడు దానికై తన, నవవసంత మధుహాసములను వెదజల్లగా, స్త్రీ, పురుషులను రెండు సుందర స్వరూపములుద్భవించినవి.” ఇది దేవసృష్టిగాథ: దేవసృష్టిగాథ.

“దేవసృష్టి నాశనమైనది. అంతటితో భోగవిలాసములంతమొందినవి. ఐనను నా తృష్ణ ఇంకను నన్నంటియే యున్నది. జలప్లావనానంతరముగూడ నేనును, నా భార్యయగు రతియును, బ్రతికియే యుంటిమి. నాయనా, మనూ, ఈ లోకమంతయు ప్రేమలీలయొక్క విచిత్ర విలాసము. ఆ సందేశమును లోకమున కెరిగించుటకే, ‘శ్రద్ధ’ నాచే నియుక్తురాలై లోకమున కంపబడినది. ఆమె నాకును, రతికిని ముద్దుబిడ్డ. మనూ, ఆమెయందు చాల మహత్వమున్నది. శ్రద్ధ జడచేతన వస్తువుల సంబంధమును సమన్వయపరచును. అశాంత జీవనములకు శాంతిని ప్రసాదించును. ఆమెను నీవు పొందగోరితివేని తగిన యోగ్యతలను సంపాదించి, అర్హుడవుకమ్ము.”

ఆ ధ్వని యటులనే యంతర్లీనమయ్యెను. మనువు కండ్లుతెరచి, “ఆమెను పొందుట కర్హతలను, మార్గములను నీవే వచింపు”మను సరికి కాము డదృశ్యుడయ్యెను. అతని సుందర మధుర స్వప్నము ముగిసెను. ఇంతలో బాల సూర్యుడు నిజప్రభాపటలములచే లోకమును జాగరిత మొనర్చెను. అంతటను ప్రకాశమయమైనది.

## వాసన

శ్రద్ధామనువులు పరస్పర మాత్మసమర్పణ మొనర్చి

కొనిరి. ఐనను ఆ యాత్మ సమర్పణము దాంపత్య ప్రేమగా పరివర్తన నొందలేదు. శ్రద్ధమనువునొద్ద కేవలమతిథి రూపముననే యుండెడిది.

మనువు క్రమక్రమముగా 'వాసన'లచే సుత్తేజితుడయ్యెను. కాముని మధురగాన మాతని కర్ణములందు నిరంతరమును గింగురుపెట్టుచుండెను. శ్రద్ధయొక్క యనుపమ సౌందర్యమునకు, కళామయమైన నవయవ సౌష్టవమునకును, ముగ్ధుడై, మోహపరవశుడై, ఆమెను తన భుజపాశములలో బంధించి గాఢాలింగన మొనర్చుకొను మధుర క్షణమునకై తహతహలాడినాడు మనువు.

శ్రద్ధయును, చిరకాలానుభవమున్న గృహిణివలె, ఇంటిపనులను చక్కబెట్టుచుండెను. ఆమె కార్యకుశలతతో మనువున కానందాశ్చర్యములను కలుగచేసెను. ఒక దినమున శ్రద్ధ యొక పశువును తోలుకొని వచ్చుచుండగా "ఈ పశువు నా కంటె నయము. ఇది శ్రద్ధయొక్క సంసర్గ ప్రేమముల కధికారిణి యయ్యెను"-అని తలచెను. ఆతని మనమున నీర్ష్యాగ్ని జ్వలించెను. తన జీవన ప్రభ్వియైన శ్రద్ధాదేవియొక్క హార్దిక ప్రేమకే ఇతర ప్రాణియైనను పాత్రమగుట యాతనికి దుస్సహమయ్యెను. ఆమెయొక్క రూప యవ్వన సౌందర్యములకు తానొక్కడే సంపూర్ణముగ ననుభవించు యధికారి కావలెనని యూహించెను. అట్టి ప్రవృత్తి పురుషజాతికి సహజము! మనువా జాతికి ప్రతినిధి. శ్రద్ధ గృహకృత్యములను చక్కబెట్టుకొని, విషణ్ణవదనుడై కూరుచున్న మనువును 'ఏల నీ విట్లైతివ'ని పృచ్ఛచేసెను. ఆ మధుర శబ్దములతో మనుని మనమున పొడుకొన్న ఈర్ష్యయొకింత తొలగినది. మనువేమియు సమాధానమీయక, మౌనముగా, నామె సౌందర్యఛాయలలో విశ్రాంతి నందుచు, తన యభీష్టము పూర్తి కానున్నదో లేదో నను జిజ్ఞాసతో నొకింత విహ్వలతజెంది యామె వైపునకు మరల మరల జూడ మొదలిడినాడు.

"మనూ ఇదివరకెన్నడూ కానరాని యశాంతి మీ ముఖమండలమున నేడేల ద్యోతకమగుచున్నది? మీ కలవరపాటునకు కారణమేమో? అటుచూడుడు! జ్యోత్స్నవితానోద్యమస్తుడగు నంశుమంతుడు, శీతకోణములతో మనలనాహ్వానించుచున్నాడు! ఆ మనోహర అచ్చటలతో హృదయములనొక్కపరి ప్రక్షాళనచేసి స్వచ్ఛమొనర్చుకొందుమా? మరియొక వైపున మహీధరములు స్వకీయ శిఖరాగ్రములచే ఆకాశమునుచుంబింప యత్నించుచున్నవి! అస్తంగతుడగు రవి తన యరుణకిరణములా విశ్వాసమయములగు మలయములందు ఇప్పుడే నిక్షిప్తమొనర్చుకొనుచున్నాడు! ఒక్కపరి, మనమామధురమయమగు ప్రకృతియొక్క సాధనా రాజ్యమున విహరింపబోదమా?" అనుచు శ్రద్ధ ప్రేమపాథేయమును చేత నిడికొని స్వప్నపథము వైపునకు నడచినది. మనువామె రూప మార్దవ మాధుర్యములకు మంత్రముగ్ధుడై యిట్లనెను. "శ్రద్ధా, నేను నిన్ను మొన్నెన్ని సారులో చూచినను నేటి నీయపూర్వసౌందర్యమును కాంచలేకపోతిని. నీ వొకయందాలరాశివి. ఇన్ని నాళ్లు నా చెంతనుండగనే నిన్ను కానలేని - నీసౌందర్యమును గమనించలేని, నేను సౌందర్యతృష్ణా విహ్వలుడనై యుంటిని." మనువులో విసర్గమైన మనోవాసన లొక్కసారిగ విజృంభమాణములైన యాసమయమున శ్రద్ధసంయమ జీవితమునుగూర్చి ధర్మపన్నములు పలికిననేమి ఫలము? ఆతడామె హస్తపల్లమును గట్టిగ పట్టుకొని, మరలనిట్లనెను. "నేడు నేనొక యపూర్వ సుందరదృశ్యమును తిలకించుచున్నాను. ఏసౌందర్యముకొరకై నేను బహుదీర్ఘకాలమునుండి తపించుచుంటినో ఆసౌందర్యమువునీవే! నిన్ను చెంత నిడికొనియే, నీకొరకు లోకమున నన్వేషించుచువెడగు నేను ఇంతకాలమును నాస్మృతినొక, విస్మరణసాగరమున తీరముగానక నిటునటు లూగులాడినది! జవ్వనీ, నీవు నాజన్మసంగిణివి. కాముని పుత్రికవైన శ్రద్ధవు నీవు! నా ప్రాణమునకు శాంతినిచ్చు జవరాలవు! అటు చూడు. చంద్రదేవుడు, తారకామాలికలతో ప్రేమని మంత్రమొనర్చుచున్నాడు! నా హృదయరాజ్ఞీ, నా సర్వస్వమును, నన్నును నీవానిగజేసికొని, నా

ఏకైక జీవనాభిలాషను పూర్ణమొనర్చి, నా సమర్పణమునంగీకరించి, నాజన్మను సఫలమొనర్చుము."

పురుషుడు స్వాభావికమైన యావేశముతో స్వాత్మసమర్పణమునవి, సులభముగ చేసివైచును. కాని తుదివరకట్లేయుంచజాలడు. నారి హృదయము చిరానుబంధమునే యభిలషించును. మనువు తన స్వార్థము సిద్ధింపచేసికొని, తదనంతర మామెను పేక్షింపకుండుటకై హెచ్చరికధ్వనించునట్లు ఆమె ఇట్లుబదులుపలికెను.

"హేదేవా! నేటి మీ ప్రేమ సమర్పణము నారీహృదయమునకై శాశ్వతబంధమగునా? నేనబలను, అమోఘమైన మీ ప్రేమ నూహించగలనో లేదో! ఆ ప్రేమ, తదుపభోగమును, ఫలితమున నన్ను సదా వినాశమొనర్చుచునే యుండునుకదా!" అని దీనముగ పలుకచుండగనే, మనువు 'దనోస్మి' అనుచు మందహాసములతో నామెను లోబరచికొనెను. పురుషుని మందహాసలీలలు, శ్రద్ధలో నొక పరివర్తనమును గలుగజేసెను. అది లజ్జ!

## లజ్జ


మనువుయొక్క ప్రేమను పొందిన తరువాత శ్రద్ధయొక్క హృదయము క్రొత్త వాంఛల నభిలషింప సాగినది. ఒక్కనాడొక ఛాయామూర్తి స్వీయ సౌందర్యముతో నామెను ముగ్ధురాలుగ నొనర్చుచు ఆలింగనాపేక్షతో తన కభిముఖమై వచ్చుచున్నట్లు కనుపించినది. ఆ ఛాయా స్వరూపము 'లజ్జ' ఆ ఛాయామూర్తితో శ్రద్ధ యిట్లు సంబోధన మొనర్చెను.

"నా జీవన వనములోని నవశిరీష ములనెన్న మనోజ్ఞమూర్తీ, నీ వెవ్వరవు? నిన్నాలింగన మొనర్చుకొనుటకై నా దేహమున గగుర్పాటుదవుచున్నది. ఏదో మానమైన స్వరముతో నీవు నన్నట్లుచేయకుండ నిరోధించుచున్నావు! నేనాలాపింపబూనిన మధుర గీతిక నీ యనురోధమున ముఖరితము కాకున్నది!"

ఆ ఛాయామూర్తి చిరునగవుతో మరల నిట్లనెను.

"నేను పంచబాణుని పత్నియగు రతీదేవికి ప్రతిబింబమును. నా పేరు లజ్జ! చంచల యవ్వనపు చదువులను నేర్పునాపని. గౌరవ మహత్తును బోధించు దాదివలె, యవ్వనమును పాలింతును. ప్రయాణ జీవనమున నెట్టిపాటులుకల్గునో ముందుగనే యువజనులకు సూచింతును. వనితల సరళ కపోలములపై యరుణ వర్ణమునై ప్రకాశించుదానను నేనే! ముగ్ధయువతుల నేత్రాంజన రేఖనై మాదకతను సూచింతును. బాధ నభివ్యక్త మొనర్పజాలని బాలకునివలె తెలియని వేదననై ప్రకటితమగుదును! చంచల యవ్వనపు సౌందర్యమును రక్షించుదానను నేనే! మరి మరి చెప్పవలెనన్నచో వీనులందు సోకనుకుమార మంజులగానమును నేను ... లజ్జను!"

(అశేషము)



# కామాయని

మూలం : శ్రీ జయశంకరప్రసాదు

అనుసరణ : శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ బి. ఏ.

(గతసంచిక తరువాయి)

శ్రద్ధ, లజ్జయొక్క ప్రసంగమునువిని మరల నిట్లు పృచ్ఛచేసెను. "మంచిది మంగళమయీ, నన్నను గ్రహించి నా జీవనయాత్రకొక శ్రేష్ఠతమమైన పదము నెరింగించి ధన్యనొనర్తువా? నా జీవనమొక దారి తెన్ను తెలియని కారుచీకటి. ఆ యంధకార మధ్యమున నొక కాంతిరేఖను దర్శించి పుణ్యము కట్టుకొందువా? నా మనమేల నిరంతము దుర్బలమై, నా నేత్రము లతిశీఘ్రముగా భాష్పకలితములగుచున్నవి? నా జీవన సర్వస్వమును పూర్ణవిశ్వాసముతో పురుషుని కర్పణమొనర్చి తద్విశ్వాస మహావృక్షచ్ఛాయలందు విశ్రమింపవలెనను మమత సదా నా హృదయమందేల జాగృతమగుచున్నది? ఎంత విచిత్రమైనదీయాత్మ సమర్పణ! దీనియందెటుచూచినను త్యాగమే కాని ప్రతిఫలాపేక్ష కానరాకున్నదే."

"అంతయునువిని లజ్జ యిట్లనెను. "ఓ నారీరత్నమా! అశ్రుధారలతో జీవిత సర్వస్వమును ధారపోసి పురుషునికై సర్వవాంఛలను త్యాగమొనర్చితివి! నీవు శ్రద్ధవు! సాక్షాత్ 'శ్రద్ధ'యే నీ రూపమున శరీరధారణ మొనర్చినది. విశ్వాసమను రజిత శిఖరమున నుత్పన్నమై జీవితమను సుందర సమతల శాద్వలముల సదా ప్రవహించు యమృతఝరివి నీవు! మానవహృదయాన, ఆదికాలమునుండియు, మంచి యూహలకును, చెడ్డ యూహలకును సంఘర్షణ జరుగుచునేయున్నది. ఆ హేతువుననే నరుని మనము సదా యశాంతముగ నున్నది. నీవు సుందర సుఖద మందహాసములతో క్షుబ్ధహృదయమునకు శాంతి ప్రదాన మొనర్పవలసియున్నది" అని స్పష్టము సందేశించి 'లజ్జ' తన స్వరూపముద్రను శ్రద్ధపైనిడి యాకాశగామి యయ్యెను!

## అకర్మ

మనువుయొక్క శ్రవణకుహరములందు కాముని ధ్వని నిరంతరము గింగురుపెట్టుచుండెను. అతడు సోమరసపానమునం దత్యంతలాలసుడై కర్మమార్గమును స్వీకరించి, యజ్ఞమొనర్ప కృతనిశ్చయుడై యుండెను. యజ్ఞకర్మముననే స్వప్నగోచరమైన స్వర్గము ప్రాప్తమగుననియు; కర్మవనముననే స్వప్నగోచరమైన, మనోమయమైన యాశాపుష్పము వికసించుననియు, నాతని ప్రగాఢ విశ్వాసము. అతనికి యజ్ఞము చేయవలెనని ఎంతటి గాఢవాంఛయున్నను అందులకు పురోహితులెవ్వరును కానరాకుండిరి. ఇది యజ్ఞమునకొక యవరోధము.

జల ప్రళయమునుండి సజీవులై బయటపడిన 'కిలాతుడు' 'ఆకులి' అను నిర్వురసుర పురోహితులు లోకమంతటను పరిభ్రమించుచు, కడకు మనువు నివాసస్థలమునకు చేరిరి. అచటి పశువులను చూచుటతోడనే వారికి నోరూరినది. మనువు యజ్ఞమొనర్పవలెనను సంకల్పముతో నుండుటరసి, ఉపయుక్తమైన సమయమున నాతనిని సమీపించి యతనితో నిట్లనిరి. "మనూ, పురోహితుడు లేదని నీవేల విచారించుచుంటివి? నీకు మేమే పురోహితులమై నీ యజ్ఞమును జయప్రద మొనర్తుము. వేవేగ నీవావసకుండమును సరిచేసి యగ్నిని రాజబెట్టుము. నీవాసించు సమస్త జీవన సుఖములను చేకూరుటకును, నిర్జనతయందలి నిరుత్సాహము నశించుటకును నీ కర్మయజ్ఞమే సాధనము. నీ హృదయరాజ్ఞియైన శ్రద్ధాదేవికికూడ నీ యజ్ఞము నూతనానందమును కలుగజేయును. నీవు గమనించితివో లేదోకాని, ఆమెకూడ ప్రకృతివోలె

నిత్యనూతనత్వమును వాంఛించుచున్నది. నూతనతా లబ్ధమైన యామె మనసును రంజింపజేయుటకైన త్వరితముగా యజ్ఞసన్నద్ధుడవుకమ్ము.

ఆకులి, కిలాతుడు మనువుచే నొక యజ్ఞమును చేయించిరి. ఆ యజ్ఞమునందు బలియొనర్పబడిన పశువుల యెముకలు గుట్టలై పడియుండెను. గుహయంతయును పశువుల రక్తపు మరకలచే నిండియుండెను. ఆ దృశ్యములు శ్రద్ధాదేవి హృదయమును కలవరపరిచెను. ఎవరి సంతసము నపేక్షించి మనువు యజ్ఞమొనర్చెనో - అట్టి తన ప్రియురాలగు శ్రద్ధ సంతసమందలేదు సరికదా, యజ్ఞమున జరిగిన భీషణహింసను, విశేషించి, మనువుయొక్క హింసాప్రవృత్తికిని మిగుల వగనొందెను. శ్రద్ధ ఏల వగచుచున్నదో మనువున కర్థముకాలేదు. అతడట్టులే సంశయగ్రస్తుడై యిన్నక, సోమరసమును కడుపారగ్రోలి మదోన్మత్తుడయ్యెను. అంతట రాత్రియై, అంధకారము పృథ్వీమండలము నాక్రమించెను. ఆకసమున శశాంకు డుదయించెను.

శ్రద్ధాదేవి శయనగృహమున ప్రవేశించి, వెలుగుచున్న రెండు కాష్ఠముల చెంగట నున్నతమైన చర్మవసనమును పరచికొని దీర్ఘయాత్రానంతరము విశ్రాంతినొందు పథికునివలె పరుండెను. ఆమె హృదయ పూర్తిగ వాంఛించిన మనువు హింసాపంకమగ్నుడౌటకు చింతింపసాగినది. ఆమె యాశలను భిన్నమైన ప్రియుని ప్రవర్తనవలన నామె నేత్రములందు వివశత తాండవమాడినది. ప్రాణి కితర ప్రాణులయెడ నేల యింతటి నిర్దయ? జీవి మరియొక జీవినేడ్పించి తానేల నవ్వజూచును? ఈ దుర్భర వ్యవహారమంతమొందుంట కుపాయములేదా?

ఇటు మనువు సోమరసపానమత్తుడై యుండగా, నాతని యందలి 'వాసన' ప్రచండరూపము ధరించినది. అతడు శ్రద్ధాదేవి యపూర్వ సౌందర్యములచే గాఢముగ నాకర్షింపబడి యామెను సమీపించినాడు. ఆ పూర్ణిమా నిశీథ సమయాన, శ్రద్ధయొక్క ముఖచంద్రకాంతుల కుప్పొంగుచున్న సముద్రమోయనునట్లామె వక్షఃస్థల ముచ్ఛ్వాసనిశ్వాసములచే కల్లోలమునందుచున్నది. ఆమె వక్షోజముల మధ్య నాలింగనా సౌఖ్య తరంగములు పెల్లుబుకుచున్నవి. అట్టితఱి మనువు శ్రద్ధను స్పృశించెను. తోడనే యతని శరీరము పులకితమై అతనియందలి వాసనా విశేషము సంపూర్ణముగ విజృంభించగా శ్రద్ధతోనిట్లు భాషింప మొదలిడెను.

“ఓ శ్రద్ధా, నీ యతీత సుందర రక్తిమచే నా మనమ్మునకు శాంతి ప్రదానమొనర్ప వేడుకొనుచున్నాను. చూడు, మన యేకాంతమున కాటంకముగా నిలువక చందమామ మబ్బులలో దాగినాడు. ఇప్పుడు భూమ్యాకాశముల నడుమ మన మిరువురమే మేలుకొనియున్నాము. ప్రేయసీ, ఈ సమస్త విశ్వమును మనము సుఖోపభోగముల తేలియాడుటకే నిర్మింపబడినది. త్వరితముగ సోమరస పాత్రికను నీయరుణాధరముల కందింపుము. నీవును నేనును ఆనందడోలికల నూగులాడుటకై జాగుచేయకుము ... రమ్ము” శ్రద్ధ మనువువంక సంకోచముతో చూచుచు నిట్లనెను. “ఏమి నేడు మీ హృదయము కడు విచిత్రముగ మారినదే! మరు ప్రళయమే సంభవించినచో మరి నేనెవ్వతెను సహచారిణిగా నొనర్చుకొని జన్మమొనగుదువో? మరల నేనిరపరాధ పశువును బలియొనర్తువో? హే ప్రియదేవా! పశువులకు జీవించు నధికారములేదా? ఈ భీషణహింస నాధారమొనర్చుకొనియే నా నీవు నవీనసృష్టిని ప్రారంభించునది? స్వార్థసాధన మొక్కటే నా మన ఏకైక ధ్యేయము-”

మనువు: “శ్రద్ధా, స్వార్థమొక తుచ్ఛవస్తువు కాదు. జీవనము క్షణభంగురము. ఇందు మన మనుభవించుటకేదైన యున్నదన్నచో, అది స్వార్థమొక్కటేగదా! దానినికూడ మనమేల కోలుపోవలెను? ధర్మపన్నములనువీడి, నేనొనర్చిన జీవహింసకిక తపించుట మానుము.”

శ్రద్ధ:- “దేవా, సుఖమునకై స్వార్థమనుమాటను నేనును అంగీకరింతును. కాని సర్వ సౌఖ్యములను తన యందే సంచితమొనర్చికొన్నచో జీవుడెట్లు వికాసమునందును? ఇతరుల నానందపరచి నీవానందించవలెను. ఇతరులకు సౌఖ్యప్రదానమొనర్చి తత్ప్రతిదానమున నధికతర సౌఖ్యమును పొందుచు, స్వసౌఖ్యముయొక్క పరిధిని విస్తృత మొనర్చుకొనుట మేలుకదా! ఏ సౌఖ్యము సర్వుల సౌఖ్యమగునో అదియే సత్యమైన సుఖముగునని విశ్వసింపుము-”

(సశేషము)

# కామాయని

మూలం :

శ్రీ జయశంకరప్రసాదు

అనుసరణ :

శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ బి. ఏ.

(గత సంచిక తరువాయి)

మనువుతో నిట్లు సంభాషించుచుండగనే తనలోని కామవాసనల ప్రాబల్యముచే శ్రద్ధ తానుత్తేజితమైనది. ఆమె యరుణాధరము లెందులకో తీవ్రముగ తపింప జొచ్చినవి. ఆమె యవస్థను చూచి "ముందు సోమ రసమును సేవింపుము, తరువాత చూతము లె"మ్మనుచు మనువు పాత్రము నందించినాడు. అతని వచనము లామె హృదయములోని రాగ తంత్రులను మీటి రమ్యధ్వనులు కల్పించినవి. ఆమె సోమరస పానము నెట్లు నిరాకరించగలదు? ఆమె లలితాధరములం సోమరసమున మునిగినవి. ఆమె కండ్లు ప్రియుని నేత్రములలో కలసినవి. ఆమె యంగ ప్రత్యంగములు నవచేతనా భరితములైనవి, మనువామెతో ప్రేముడి యుట్టిపడునట్లుగా నిట్లు పలికెను "శ్రద్ధా నేటిరాత్రి నీ ముఖ బింబము చందమామతో సాటిగా శీత కిరణ వికీర్యమాణమై విలసిల్లుచున్నది! ప్రియా, నీవు నా జీవనానందమునకు చరమావధివి కమ్ము! నీకును నాకును మధ్యనున్న లజ్జా యవనిక ఇరువురిని చెరియొక వైపున నంధకారమునకు త్రోయుచున్నది. దానిని తొలగింపుము. నా మేనిలో మేనివై, ప్రాణములో ప్రాణమువై కలసిపొమ్ము—" శ్రద్ధ వాసనా వశయై మానము వహించెను. మను వొక్క పరి యామెను గాఢ పరిష్వంగన మొనర్చి, చుంబనముల వర్షమును కురిపించినాడు. వారిలోని భిన్నత నశించినది.

## ఈర్ష్య

శ్రద్ధామనువుల భోగ ఫలితముగ శ్రద్ధ గర్భమును ధరించినది. ఆమె దేహచ్ఛాయ తెల్లగ పాలిపోయి, శరీరము కృశించుటవలన మనువునికామె యనాకర్షణీయమైనది. ఆమెయొక్క చంచల సౌందర్యముల స్థానమును సరళత యాక్రమించినది.

శ్రద్ధయొక్క ప్రేమలో పూర్వపు హావభావ ప్రేమాలాపములుగాని గాఢ పరిష్వంగ వాంఛలుగాని, కానరాకుండెను. ఒకప్పుడామె ముఖ మండలము మంద హాస కాంతులను ప్రసరించుచు, గాఢమైన యా కాంక్షతో నాతని చలింపజేసెడిది. పూర్వపు ప్రేమాలాపము లంతరించినవి. ప్రణయ కోపములు నశించినవి. ఉల్లాసరహితయై, స్మితరేఖా విహీనయై యామె ఎల్లప్పుడు నేదోపనిచేయుచు కాలము గడపెడిది. ధాన్యము నేరి, దంపి కుంభ మొనర్చుట, ధాన్య బీజములను సంగ్రహించుట కదురులతో నూలు తీయుట మొదలగు గృహకార్యము లామెకు నిత్యకృత్యము లైనవి.

ఆమె యందలి యాకర్షణశక్తి దూరమగుటవలన మనువు తరచుగ నామెను వీడి వనసీమలకు పోవుచు మృగయా వినోదమున నానందించు చుండెడివాడు. కొంతకాలమున కతనికి మృగయావ్యసనముగూడ సంతృప్తి నీయజాలక పోయెను. అతని జీవితములో వర్తమానదశ యంత్యమును సమీపించినది. అతనిలో స్వకీయ ప్రభుత్వమును స్థాపించవలెనను వాంఛ తల యెత్తినది.

(సశేషము)

# కామాయని

మూలం :

శ్రీ జయశంకరప్రసాదు

అనుసరణ :

శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ బి. ఏ.

(గత సంచిక తరువాయి)

ఒకదినమున వేటనుండి తిరిగివచ్చి స్వనివాసమైన గుహకు దూరముననొకచో తన ధనుర్బాణములను క్రిందనుంచి తానుకూడ నేలపై కూరుచుండెను. గుహలో శ్రద్ధ, మనువుకొరకై నిరీక్షించుచుండెను. నిరవధికశ్రమచే నామె ముఖమండలమున స్వేద బిందువులు రాలుచుండెను. మాతృత్వభారవహనముచే నాపె వక్షోజములు వినమ్రములయ్యెను. గర్భవహనపీడననుభవించు, సర్వావిధముల నాకర్షణా విహీనమైన శ్రద్ధ నవలోకించి హతాశుడైనట్లులుకును పలుకును లేక నిలచినాడు. శ్రద్ధ మందహాసముల విరజిమ్ముచు మధుర స్వరముతో నిట్లనెను. "ప్రియా! రోజంతయు నీ వెంట తిరుగాడుచుంటివి! రోజంతియు నీ కొరకు ప్రతీక్షించుచుంటిని! నీ ఇంటిని, నీ యిల్లాలిని, కడకు నీ శరీరమునుకూడ మరపించునట్టి ప్రీతికరమా నీ మృగయావినోదము! అటుల చూడుము! విహంగముల జంటలు కులాయములలో ప్రవేశించి బిడ్డలను చంచువులతో చుంబనమొనర్చుచున్నది! ఆ గూండ్లలో నామోద ప్రమోదముల కలవరము! నా యింట నిశబ్దమయశూన్యము! ప్రియా! ఏలోపమువలన నా యిల్లువదలి యితర చోట్ల తిరుగాడుచుంటివో నే నెరుగవచ్చునా"

మనువు కరుణరసముట్టిపడునట్లీవిధముగ వక్కాణించినాడు. "శ్రద్ధా, నీవలన నేలోపమును లేదు. కాని నేనే ఏదో తెలియనికొరతవలన బాధపడుచున్నాను. నా కత్యంత ప్రియకరమైన వస్తువును దేనినో కోలుపోయినట్లు నాకు విపరీతానుభవము కలుగుచున్నది. తత్స్మరణ మాత్రముననే నాకు వ్యాకులము కల్గుచున్నది—

నేనొకమాట నడిగెదను. శ్రద్ధా నిన్ను గాఢముగ ప్రేమింపగోరు నా పట్ల నీ వేల యుత్సాహవిహీనవైతివి? ప్రియా! హర్షముతో నొడలు పరవశమానట్లు నవ్వుచు మాటాడు, నీ మధుర కంఠమునుండివచ్చు ప్రతి మాటయును నా బ్రతుకున కొక తీయనిపాట కావలె! కాని ... ఒకప్పుడు నా జీవనమునే మరపించిన నీ ప్రేమలోనివ్యగ్రత మేమైపోయినది? నీవు దినమంతయు కదుటితో నూలు వడకి కాలమును వ్యస్తమొనర్చుచుంటివి. మనము ధరించుటకై చర్మములకొఱత లేనప్పుడీవస్త్రముల నెవ్వరికై సిద్ధపరచుచుంటివో చెప్పు! ఇందేదో రహస్యము దాగియున్నది. శ్రద్ధా, త్వరగా చెప్పు!"

శ్రద్ధ:—నాకు పశువధోద్యోగమున లభించిన చర్మవసనముల నుపయోగించుటయిష్టముగనున్నది. అందువలనే కదుటితో నూలువడకుచుంటిని. ప్రియా! ఒక్కమాట, ఆత్మరక్షణకై వస్త్రములను ధరించి క్రూరజంతువులను వధించుట మంచిదే! కాని, నిరపాయకరములైన పశువులనేల నీ కొరకు కత్తులతో నరకెదవు? ఆ సాధు జంతువులనేల జీవించనీయరాదు? పశువులకంటె శ్రేష్ఠులమైన మనము, కనీసము మన లాభముకొరకైన వానికేల జీవించు నవకాశమీయరాదు?"

మనువు:—"శ్రద్ధా, అహింసత్యాగము అను సారవిహీనపు పలుకుల వ్యాఖ్యానము నా చెవులకెక్కదు

నే నెప్పుడును ఐహికభోగములనుండి వంచితుడను కాజాలను. జీవితకాలము చాల పరిమితమైనది. అమూల్యమైనది. జీవితసౌఖ్యమును పరిపూర్ణముగ భోగించుట నా నిశ్చితాభిమతము. హింసయే నా కానందము నిచ్చుచో - దాని నెప్పుడు విడువక, తత్ప్రవృత్తి నొక వరప్రసాదముగ భావింతును. **దానికేమి లెమ్ము.** కాని - శ్రద్ధా! మరల నొక్కసారి చెప్పుచున్నాను, నీ పరిపూర్ణ ప్రేమను నాపై కేంద్రీకరింపుము. నీ కంటిపాపలో నెల్లప్పుడును నా చిత్రము నే చూచి యానందింతును గాక! నా హృదయ దర్పణమునందు సదా నీ చిత్రమే విద్యమానమగుచుండు గాక! నవ్వుము, శ్రద్ధా, నవ్వుచు మాటాడుము."

శ్రద్ధ యతని హస్తమును పట్టుకొని "నేనొక నూతన ప్రపంచము నిర్మించితిని. దానిని తిలకించి యానంద ప్రమోదముల నందు"మని మనువును కంధరాంతర్భాగముననున్న కుటీరమును చూపెను. ఆ కుటీరమునందొక ఊయల వ్రేలాడుచు కనుపించినది. ఊయలను చూచుటతోడనే 'ఇదెవ్వరికొరకో' యని వేదననొందిన మనువుయొక్క మనమున తొలిసారిగా 'ఈర్ష్య' యుదయమయ్యెను.

"మనూ! ఈ కులాయమేర్పడినదే కాని ఇందు వసించు పక్షి యింకను రాలేదు. నేడో, రేపో వచ్చును. వచ్చిన తరువాత నా పక్షి నగ్నముగ నుండరాదు కదా ప్రియా! ఆ పక్షి మన శిశువు. ఇక నీవు వేటకు పోయినను ఈ యిల్లు నిశ్శబ్దమయాశూన్యముగ నుండబోదుసుమా! ఆ శిశువు నీ యూయలలో లాలింతును. తన మధురవాణితో నన్నా శిశు వానందపరచుచుండును — తెలిసినదా!"

మనువు:—"హతోస్మి, శ్రద్ధా! ఐనచో నీ ప్రేమ ద్విధాభాజ్యమైనదన్నమాట! అట్లు వీలులేదు. శ్రద్ధా! సౌరభతరంగములతో నూగులాడు పుష్పలతికవలె ఆనందమును పట్టజాలక నీ వూగులాడుచుండగా నాభియందే సుగంధము నుంచుకొని దానికొరకై వనముల తిరుగాడు కురంగమువలె, నిన్ను నా చెంతనే యుంచుకొని ఆనందముకొరకై పరితపింపజాలను తెలిసినదా? నేను నీ సంపూర్ణ ప్రేమను వాంఛించుచున్నాను. అట్టి యవిభక్త ప్రేమను పొంది, నిన్ను భోగించి స్వాత్మానంద మందెదను ... ఆ ... అట్లు కాదు మరచితిని! నీ యందలి భోగము నా కవసరము లేదు. శ్రద్ధా! నీ ప్రేమ నర్థించు భిక్షువునై ఇక నేనుండజాలను. నీ సుఖములను నీవే యనుభవించి నా బాధలకై నన్ను దుఃఖింపనిమ్ము. నేనొక కంటకమును. నన్నేరి పారవైచి నీ నవపుష్ప గుచ్ఛమునకు నిత్యనూతన సౌఖ్యములను చేకూర్చుకొనుము, నేనిక పోదును" అనుచు మనువటనుండి వెనుదిరిగి చూడక వేగముగ నడచి వెడలెను.

"ఓ నిర్మోహీ — ఒక్కమాట నిలు - నిలు నిలు!" అని శ్రద్ధ యవ్యధానముగ నరచినది. ఆ యాక్రోశము లడవిపాలైనవి. అప్పటికే మనువు కనుచూపుదాటినాడు.

### ఇడ

శ్రద్ధను వీడిన తరువాత మనువు మరల తన జీవనగాథను తలచి దుఃఖింప మొదలిడినాడు. ఏల తన జీవనము నిస్సంతోషమై, దుఃఖాంధకార సమాచ్ఛాదితమైనదో యాతని కవగాహన కాకుండెను. అట్టి సమయమున, నాతని మనమున పశ్చాత్తాప బీజములు ప్రాదుర్భావ మందెను.

"నేను వట్టి మతిహీనుడను. నాకై జీవనసమర్పణ మొనరించిన శ్రద్ధాదేవియొక్క ప్రేమలతలను మొదలంట త్రుంచిన నిర్దయుడను. కడకు నా భావి సంతానమైనను, శ్రద్ధయొక్క ప్రేమకు పాత్రము కారాదని వాంఛించిన మమతాహీనుడను. ఈర్ష్య, పూర్ణరూపిణియై యంతరంగము నావరించినది! నా యంతటి ఈర్ష్యాళువును నేనే — శ్రద్ధను నిరాకరించి సౌఖ్యాన్వేషణమునకై నేను పయనించు మార్గము ముందు పూలబాటవలె కన్పట్టి, అందు ప్రవేశించు సరికి కంటకాకీర్ణమై నిజస్వరూపమును ధరించినది"

(సశేషము)

# కామాయని

మూలం :
శ్రీ జయశంకరప్రసాదు

అనుసరణ :
శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ బి. ఏ.

(గత సంచిక తరువాయి)

ఇట్లు పశ్చాత్తాపతప్తుడై మనువు నడచి, నడచి కడకు సరస్వతీనదీ తీరముచేరి ఆ తీరముననే శిథిలమైన సారస్వత నగరమునందు జొచ్చినాడు. అచటి వాతావరణమంతయు నిశబ్దమయమై, వేదనాపూరితమై యుండెను. ఆ నగరమున ధ్వంసమైన భవనముల యవశిష్టభాగములు — తానదివరకు చూచిన ప్రళయ దృశ్యములను జ్ఞప్తికి తెచ్చుచు, నాతని భయభీతచిత్తు నొనర్చెను. ఆతడు వ్యాకుల చేత నున్ముఖుడై యటే చూచుచుండ, నొక ధ్వని యతని కర్ణముల సోకినది.

"ఓ మనూ, విశ్వాసమయియు, ప్రేమమయియునైన మహిళారత్నమగు శ్రద్ధ నొక తుచ్ఛ వస్తువుగా పరిగణించి పరిత్యజించితివి. భోగవిలాసములలో వ్యతీతమొనర్చు సమయమునే, వాస్తవజీవనమని తలచి, 'వాసన'లను పూర్తినొనర్చుకొనుటయే స్వర్గమని భావించితివి. నీ పురుషత్వమునందలి గర్వాతిశయములో, స్త్రీకికూడ లోకములో కించిన్మాత్రమైనను అస్తిత్వ మహత్వములున్నవని యామోదింపవైతివి. నీవధికారివి. ఆమె యధికృత. మనూ! అధికారులకు, అధికృతులకునుగల సంబంధము పామరశ్యములోనే యున్నదను జ్ఞానసూత్రమును నీవేల విస్మరించితివో ?"

ఆ ధ్వని విని మనువు కంపనము నందినాడు. ఆ కంఠస్వరము ఒకప్పుడు, తన చిత్తశాంతిని దోచుకొన్న తన పూర్వపరిచితుడగు కామునిదని మనువు గుర్తించెను. ఆతడు తీవ్ర దృక్కులను ప్రసరించుచు కామునితో నిట్లనెను.

"ఏమి - నేనింతవరకును దేనికొరకు తపించి సాధనచేయుచుంటినో అది వట్టి భ్రాంతియేనా ? కామదేవా ! ఒకసారి శ్రద్ధను పొందుమని ప్రేరేపించినవాడవు నీవు. నేనామెయందు భోగము ననుభవించితిని. ప్రేమామృతభరితమైన యా జవ్వని హృదయ భాండమును నాకర్పించినది. ఐనను నా హృదయమందలివాంఛ ఏల పరితృప్తము కాకున్నది?"

"నిజమే మనూ, శ్రద్ధ తన ప్రేమామృత భాండమును నీ ప్రోల నర్పించినది. కాని శారీరిక సౌందర్యమునకు ముగ్ధుడవై, తత్సౌందర్యసందానుభవజాలమున చిక్కుకొని, అమృతభాండమైన యామె హృదయమును స్పృశింపనైన లేదు ! ఎల్లప్పుడును నేను — నాది అనునవివేకధ్వాంతరాగము నాలాపించుచు వాస్తవిక ప్రేమను గ్రహింపజాలవైతివి. మనూ ! ఒకే శాఖపై పూవులును ముండ్లును కలిసి యుండగా, పూలను నిరాకరించి ముండ్లనేరికొన్నట్లు, పావన ప్రేమను ప్రక్కకునెట్టి 'వాసనా నలములను' వలచినావు ! తత్ఫలితముగా నీ మనము సదా వ్యాకుల మందుచున్నది. ఇదే నేటిస్థితి ! మనూ! ఈ నీ చేతల ఫలితముననే నీవొనర్చు "నవీన మానవ" సృష్టికూడ సదా భేదభావములలో సతమతమగుచు, నిరంతరము నశాంతికి లోనగుచుండును. నీ సమగ్ర జీవనమే "మానవుని సంగ్రామ రంగమగును. నేచెప్ప

వలసినదింతే — పొమ్మా, జీవితాంత పర్యంతము నిరాశాంధకారమున మునిగియుందువులే" అని పలికి కామదేవునివాణి శాంతించినది. అంతటను నిశ్శబ్దముగనున్నను, మనువుమాత్ర మశాంత హృదయుడై, అంధకారమువలె దృశ్యమానమగుచున్న భవిష్యమును నిరాశతో తిలకించుచు నటనేయుండెను.

కొంతసేపటికి సూర్యభగవాను డుదయించెను. అన్ని దిక్కులను ఉషఃకాంతులు సువ్యాప్తములైనవి. పక్షులు కలరవ మొనర్చినవి. మందవాయువులు వీవసాగినవి. అట్టి సుందర వాతావరణమున నొక సుందరబాల మనుని కట్టెదుట నిలువబడినది. ఆ మూర్తి నేత్రముల కొక సాకార మహోత్సవము. సౌందర్య భండారమైన యామె ముఖమండలము మందహాస రుచులతో యందమును వర్ణించుచుండెను. ఆ యవివేణి కురులు వింతెండ తర్కవాదములవలె కుటిలములైనవి. ఆమె మూర్ధము విశ్వమకుటమైన యర్ధచంద్రుని యందము నపహసించుచున్నది. ఆమె నేత్రముల ప్రేమ వైరాగ్యరసము నొకే సరసను వహించు రెండు మనోహర కమలపాత్రములు! ఆమె యుత్తుంగ కుంభస్త ద్వయమును జ్ఞానవిజ్ఞాన చిహ్నములు రెండునుకలిసి యుపస్థితములైనట్లు దృశ్యమానమైనది. ద్విరేఫముల మధురగానములచే నిండిన శిరీషమునోలె నామె ముఖము సంగీతభరితమైనది. మను వామె పరిచయమునుకోరి, యిట్లు ప్రశ్నించెను. "ఆలోకమయీ! నీ వెవ్వతెవు! నిను జూడగనే ఖిన్నమైన మనస్సున చైతన్యముదయించును. నారీ! నీ చిరునగవులతో చైతన్యదాన మొనర్చుచు నీ దేహచ్ఛాయలతో స్వర్ణ కాంతులను వ్యాప్తమొనర్చుచున్న సుదతీ నీ వెవ్వతెవు!"

ఇడ:— నేనా! నా పేరు 'ఇడ' మీ రెవ్వరో — ఇచ్చట నేల తిరుగాడుచుంటిరో నే నెరుగ వచ్చునా?

మను:— నేను క్లేశమును సహించుచు జీవనయాత్ర నొనర్చుచున్న విశ్వపథికుడను. మను నామధేయుడను.

ఇడ, మనువుయొక్క హతాశాప్రసంగమును ఆలకించి, సదయమై మనువునకు స్వాగతమిచ్చి సారస్వత నగరములోనికి కొనిపోయినది. శిథిలమై శోభావిహీనమైన సారస్వత దేశము నామె మనువునకు చూపించుచు నిట్లనెను.

"చూడుము. లోకములో దేనికిని నీ వధైర్యపడరాదు. ఎవరి సహాయముకొరకును చేతులుచాచి 'దేహి' యనరాదు. నీ కాళ్ళపై నీవు నిలువబడు స్వతంత్ర ప్రవృత్తి నలవడజేసికొనుము. ఐశ్వర్యపరిపూర్ణమైన ఈ ప్రకృతి పరమరమణీయమైనది. నీవు పరిశ్రమ నొనర్పబూనుము. ధనధాన్యముల నుత్పత్తి చేసి సంపూర్ణ సారస్వత ప్రదేశమునకు పాలకుడవు కమ్ము. ఈ రాజ్యమునకు నీవే శాసనకర్తవు కమ్ము. శాస్త్రీయవిజ్ఞాన సాధనములతో జడ వస్తువులను కూడ చైతన్యవంతములుగా నొనర్చి, నీ విమల యశమును విశ్వమున వ్యాపింపజేసికొనుము."

ఇడ, తన యుత్సాహవర్ధక ప్రసంగముతో, మనువునందొక నవ్యస్ఫూర్తిని సంచరింపజేసినది. అందులకు మనువు తన కృతజ్ఞతను ప్రకటించుచు "నేటివరకు నిద్రాణమైపడియున్న నా మనోభావముసపక్షి నేడే కలరవ కంఠనాద మొనర్చుచు లేచి, ఇచ్ఛాభరితమైన ప్రేమతరంగమువోలె నర్తన మొనర్చుచున్నది — ఇడా! ఇదియంతయు నీ సందేశ ప్రభావము" అనుచు, అన్ని యాలోచనలను విడనాడి స్వబుద్ధి (ఇడ) నాధారముగగొని సౌఖ్యమును సాధించుటకై కర్మమార్గమును స్వీకరించి, కర్మముననే విలీనుడయ్యెను!

## స్వప్నము

సారస్వత నగరమును పునర్నిర్మింపుమని ఇడ ప్రేమపూరిత స్నిగ్ధవచనములతో మనువు నాహ్వానించెను. తదర్థసిద్ధికై మనువు కార్యరంగమున ప్రవేశించెను. అచట శ్రద్ధ తన నవజాత శిశువుతో దుఃఖమయ జీవనము గడపుచుండెను. భర్తృవిరహాగ్ని సంతప్తయై యామె యస్తి పంజరముగ మారెను.

(సశేషము)

# కామాయని

మూలం :
శ్రీ జయశంకరప్రసాదు

అనుసరణ :
శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ, బి. ఏ.

(గత సంచిక తరువాయి)

దౌర్బల్యమువలన ఆమె రూపము, వర్ణము, శోభ నశించి రేఖాచిత్ర సదృశయమైనది. ఆమె నేల రాలిన నష్టమకరందకుసుమము కిరణచంద్రికా విహీనమైన ప్రాతఃకాల ప్రభాహీన చంద్రబింబము! ఆమె శరీరము సూర్య, చంద్ర తారకావిరహితమైన సాయం సంధ్య. ఆమె నిర్జన ప్రదేశమందు కనుపించు మూర్తీభవించిన మానవబాధ. ఆమె లోకమునందలి యస్పష్ట యుదాసీనత ! స్వయం వేదన ! ఒకసారి ఆమె తన గత జీవనమును జ్ఞప్తికి తెచ్చుకొన్నది. కష్టమయమైనను— ఆ యతీతకాలమెంత మధురమైనది ! దానిని తలచుకొని యామె — ఆశ్రయవిహీనుడైన వ్యక్తిగత జీవనపు మణిహారము తెగి చిందరవందరగా రాలిన రత్నముల నేరుకొనుచు సంతసించునట్లు లామె, ఒక్కొక్క ఘట్టము నే జ్ఞప్తికి తెచ్చుకొని, తత్ స్మృతులలో లీనమైనది.

మనువు తన్ను తిరస్కరించినను, శ్రద్ధమాత్ర మాతనిపై కుపితయై దుష్టయోచనల నొనర్చుటలేదు. "నేను ప్రియునిచే వంచితనైతిని. అయినను నా జీవితము నాతనికే యర్పించితిని. అదియొక్కటే నాలోని స్వాభిమాన వస్తువు. ఆహా, ప్రేమ ప్రభావమెంత బలీయమైనది. ప్రాణవినియమమే ప్రణయమను భయంకర వ్యాపారమున కాదిమూలము. ఎవరికి ప్రాణము నర్పింపదలతువో — త్రికరణ శుద్ధిగ నర్పింపుము. దానినొక పెట్టుబడిగ భావించి లాభము తీయజూడకుము. నీవు ప్రతిఫలము నొందవలెనని వాంఛింతువో — అది ఎన్నటికిని సఫలము కాజాలదు ! సంధ్య దినదినము తన ప్రియతముడైన రవిని రాత్రి కర్పించుచు, తాను మాత్రము చెల్లాచెదరైన తారాగణములను పొందుచుండును. అయినను నిశలో లీనమైన సూర్యదేవునిపై ప్రతీకారమొనర్చుట కాలోచించదు.

శ్రద్ధ తన నవజాతశిశువైన 'మానవుని'తో నా కుటీరముననే దుఃఖమయ జీవితమును వ్యతీతమొనర్చుచుండెను. ఒకనాటి రాత్రమున నామె కొక విచిత్ర స్వప్నము వచ్చెను. ఆ కలలో నొక సుందర సువిశాల నగరమున మనువు నివశించుచున్నట్లామె కాంచినది. ఆ నగరమున నేలను, నింగిని ఏకమొనర్చు నున్నత భవనములున్నవి. అచ్చట భూములు పచ్చని పైరుల వ్యవసాయముతో కలకలలాడుచున్నవి. అచట లోహములను కరగించి, వింత వింత యాభరణములను, క్రొత్త క్రొత్త యస్త్రములను కర్మచారులు నిర్మించుచుండిరి. ఒక వంక మదగజముల ఘీంకారములతో, మరియొకవంక కన్యకామణుల కలరవగానములతో శోభాయమానమగుచున్న దివ్య భవనపు సింహద్వారములనుదాటి, సింహాసనాసీనుడైన మనువును కాంచినది. అతని హస్తమున సురాపాత్ర మున్నది. చెంతనే 'ఇడ' నిలచి పాత్రమును మదిరాసముచే పూరించుచుండెను. మనువు మద్యపానమత్తుడై, 'పీత్వా పీత్వా పునఃపీత్వా' యానందమున మునిగి తేలుచు 'ఇడ'తో నిట్లనెను.

మనువు:—"ఇడా, ఇంక నేమైన చేయవలసినపని మిగిలి యున్నదా ? "

ఇడ:—"ఓ! అప్పుడే గడచి గట్టెక్కితినని తలపోయుచున్నావు కాబోలు నే! అయినచో నొక ప్రశ్న—మనూ! జీవితముయొక్క సమస్త సాధనములను

స్వవశమొనర్చుకొన్నచో — నీ పని సఫలమైనట్లే. ఏమి? అది పూర్తి యయ్యెనా?"

మనువు:—"లేదు. పూర్తి కాలేదు. ఇడా! నా హృదయమందేదో కొఱత నన్ను బాధించుచునే యున్నది. నేనొక దేశమును నివాసముగా నేర్ప రచుకొంటిని. కాని, నా మనోదేశమున మాత్రము శూన్యమే దృశ్యమానమగుచున్నది ... ఇడా! నీ వెంతటి సౌందర్యవతివి! నీవు నా కండ్లకొక యాశవు. కాని ... నీపై నా కధికారమేమున్నది! నీ కనుబొమలు ప్రతిపద చంద్రమావలె వంకర తిరిగి క్రోధమును సూచించుచున్నవి. నీ నేత్రములందు మానభంగమునసురోధించు తీవ్ర సంకేతములు దృశ్యమానములగుచున్నవి. ఓ చేతనామయీ, నీ వెవ్వరిదానవు! నీ సుందర ముఖమండలమునకు, చంచలనయనములకు అధికారి ఎవ్వరు?"

వాసనా ప్రేరితుడై మనువిట్లు ప్రసంగించుచుండగా, కామోత్తేజ ముద్రితమైన యాతని ముఖములోనికి చూచుచు, సావధాను నొనర్చి, "మనూ! నీవు ప్రజాపతివి, తక్కుంగలవారందరును ప్రజలు - అయినచో, నీ విట్లు సందేహజనకములగు ప్రశ్నల నేల వేయుచుంటివో?" "నా హృదయరాజ్ఞీ! నేను ప్రజాపతినైనను, ప్రకాశము నర్థించు భిక్షుకుదను. ఒక్కసారి ... నీ మదురాధరామృతముతో, నా చిరతృష్ణ నెప్పుడు తీర్చుకొందునో — చెప్పు" అనుచునే మనువు ఇడను తన భుజములతో బలముగ నావరించి వశమొనర్చుకొనెను.

అదే క్షణమున ప్రళయదృశ్యములు మరల విద్యమానములైనవి. పృథ్వి కంపించి గడగడలాడినది. భయంకరమైన యార్తనాదములు వినవైనవి. ఇడ కూడ శరణోపాయమును వెదుకజొచ్చినది.

ఇడ మనువున కాత్మజ. ప్రజ ఆమెను మోహించిన పాపఫలితముననే ప్రళయకారియైన శాపము సిద్ధమైనది. సంహారరుద్రుడు తృతీయ నేత్రమును తెరచి, తాండవమునకై కాలినెత్తినాడు. ప్రకృతి భయభీతయైనది. ప్రజాకోటియంతయును, క్రోధముతో, నొక్కు పెట్టునవచ్చి ప్రజాపతియైన మనుని ద్వారమును సమీపించెను. ఆ కోలాహలమునకు ద్వారపాలకులు భీతితో నియతి తప్పినారు. భయావహుడై మనువు రహస్యస్థలమున దాగెను. అచట నుండి "ఇడయే ప్రజకు నేతృత్వము వహించి, విప్లవము నడుపుచున్నట్లును, ఇది యంతయు ఆమె పన్నిన వ్యూహమేయని విశ్వసించినాడు మనువు. తనలోనంత స్థితమైన దుఃఖమునకు క్రోధమును జతపరచి "ద్వారమును బంధించుడు! ఎవ్వరిని లోనికి రానీయవలదు!" అని బిగ్గరగా నాజ్ఞాపించి మనువు శయనగృహమందు జొచ్చెను."

ఇది రానాటి స్వప్నకథ. ఇంతటితో నామెకు మెలకువవచ్చినది. ఆమె కండ్లుతెరచి స్వప్నసందర్శిత ఘట్టములకు భీతిలి కంపించసాగెను. "అయ్యో, నా ప్రియుడింతటి కపటియయ్యెనా!" అని వగచుచు, ఆతని క్షేమమునకై దైవమును ప్రార్థించుచు, దుఃఖముతో నామె యా రాత్రి గడపెను.

(సశేషము)

